కులమత విభేదాలతో నిమిత్తం లేకుండా వివాహాల్లో స్త్రీపురుషులకు సమాన హక్కులనిచ్చే

ప్రత్యేక వివాహాల బిల్లు

భారత జాతీయ సివిల్ కోడ్ నిర్మాణానికి ప్రాథమికచర్య

కుల, మత విభేదాలతో నిమిత్తం లేకుండా పరస్పర ప్రేమ గౌరవాలను ఆధారం చేసుకొని స్త్రీ పురుషులు వివాహ మాడ గలిగినప్పుడే వారు స్వేచ్ఛాయుతమైన, సౌఖ్య ప్రదమైన, దాంపత్యజీవితాన్ని అనుభవించి, దేశ పురోభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడగలుగుతారు.

స్త్రీకి కూడా పురుషునితో పాటు ఆర్థిక స్వాతంత్ర్యం లేనంతకాలం సమాజం త్వరితగతిని పురోగమించలేదు. కుల, మత విభేదాలతోనిమిత్తం లేకుండా దేశాని కంతటికీ ఒకే రకమైన సివిల్ కోడ్ ఉండాలని చాలకాలంనుండి అభ్యుదయ కాముకులంతా- ముఖ్యంగా మహిళా సంస్థలు మన దేశంలో ఆందోళన చేస్తున్నాయి. వివాహాల్లో స్త్రీలకు పురుషులతో పాటు సమానమైన ఆస్తి హక్కులు ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి కావడానికి అవకాశ మేర్పడుతుంది.

కనీసం హిందువులకు సంబంధించిన న్యాయశాస్త్రాన్ని క్రోడీకరించాలన్న ప్రభుత్వమే పిండిదూళోడ్ బిల్లుగా రూపొందింది. దీనిపట్ల మితవాదుల, అభివృద్ధి నిరోధక ఛాందసుల నుండి వచ్చిన వ్యతిరేకతకు లొంగిపోయి కాంగ్రెసు ప్రభుత్వం హిందూ కోడ్ బిల్లును కొన్నిభాగాలుగా విడివిడిగా పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి సంసిద్ధపడింది. ప్రత్యేక వివాహాల బిల్లు అందులో ఒకటి.

రాజ్యసభలో ఆమోదించబడిన ప్రత్యేక వివాహాల బిల్లులో కొన్ని లోపాలున్నప్పటికీ మనదేశంలో ఒక జాతీయ సివిల్ కోడ్ రూపొందేందుకు దోహదం ఇచ్చే రీతిలో అది ఉంది. అందువల్ల అభ్యుదయకాముకు లంతా ఈ బిల్లును ఆహ్వానిస్తున్నారు.

1952లో తయారు చేయబడి అప్పటి నుండీ పార్లమెంటు ముందున్న ఈ బిల్లులో ఆ తరువాత చాల మార్పులు చేయబడ్డాయి.

బిల్లు వివరాలు

ఈ బిల్లు దేశంలోని అన్ని మతాల వారికి వర్తిస్తుంది. వివిధ మతాలకు చెందినవారు వివాహమాడేందుకు వీలుగా 1872 లో ప్రత్యేక వివాహ చట్టం అమల్లోకి వచ్చింది. ఆ చట్టం స్థానే ప్రస్తుత ప్రత్యేక వివాహాల బిల్లు ప్రవేశపెట్టబడింది. పాతచట్టం ప్రకారం వివాహమాడేవారు తాము ఏ మతానికీ చెందినవారంకామని ప్రకటించవలసి ఉంటుంది. ఒకే మతానికి చెందినవారు కూడా రిజిస్ట్రేషన్ ద్వారా వివాహ మాడేందుకు వీలుగా ఆ తరువాత ఈ చట్టం సవరించబడింది.

1952లో తయారు చేయబడినప్పుడు బిల్లు ఈ క్రింది అంశాలతో ఉంది:

1. ఈ బిల్లు విషయమై మొట్ట మొదట గమనించవలసిన విషయమేమంటే దీనికి నిర్బంధస్వభావం లేదు. ఇష్టమైనవారే ఈ బిల్లులోగల అవకాశాలను వినియోగించుకొని వివాహ మాడవచ్చు. భారతదేశంలో జమ్మూ - కాశ్మీరుకు నువహో తతిమ్మా ప్రాంతాల్లో ఏమతానికి, ఏ కులానికి చెందినప్పటికీ, అటు ఏ మతాన్నీ విశ్వసించనివారు సహితం ఈబిల్లు ప్రకారం వివాహ మాడవచ్చు.

1. ఈ బిల్లు ప్రకారం వివిధ మతాలకు, కులాలకు లేక ఒకే మతానికి చెందిన స్త్రీ పురుషులు ఈ క్రింది మరతులకు లోబడి వివాహ మాడవచ్చు.

2. వివాహాన్ని ఏ పద్ధతిలోనైనా, ఎక్కడైనా చేసుకోవచ్చు.

— వధూవరులకు 18 సంవత్సరాల వయస్సుండాలి. 18 యేండ్లు వయస్సుండి 21 సంవత్సరాలకు లోపున్న వారైతే సంరక్షకుని అనుమతి ఉండాలి.

—వివాహానికి ముందు ఉభయులలో ఏ ఒక్కరికీ భర్తగాని, భార్యగాని ఉండరాదు.

—హిందూ వివాహ విడాకుల బిల్లులో పున్నట్లే అన్నా చెల్లెలు, మేనమామ, మేనకోడలు, మేనత్త మేనల్లుడు, అన్న దమ్ముల బిడ్డలు, సోదరి సోదరుల బిడ్డలు, అక్కచెల్లెండ్ర బిడ్డలు - ఈ రకమైన బాంధవ్యాన్ని వధూవరులు కలిగిఉండరాదు.

—ఉభయులలో ఏ ఒక్కరికి పిచ్చిగాని, మతిభ్రమగాని ఉండరాదు.

3. ఈ మరతులకు లోబడి వివాహ మాడదలచిన స్త్రీ పురుషులు వివాహానికి ముందు 30 రోజుల నోటీసును వివాహాల ఆఫీసరుకు ఇవ్వాలి. వివాహ మాడదలచిన స్త్రీపురుషులు ఒకపత్రంపై సంతకంపెట్టి వివాహాల ఆఫీసరుకు అందజేయాలి. ఈ పత్రంపై ముగ్గురుసాక్షుల సంతకం ముండాలి. 30 రోజుల నోటీసు కాలంలో వారి వివాహానికి ఎవరైనా అభ్యంతరం పెడితే అది కోర్టు పరిశీలనకు పంపబడుతుంది. నోటీసు యిచ్చిన మూడు మాసాల లోపున వివాహం జరుగని పక్షంలో మరల కొత్తగా నోటీసు ఇవ్వవలసి ఉంటుంది.

4. ఈ శాసనం అమలులోకి రాక ముందు వివాహ మాడిన స్త్రీ పురుషులు సహితం ఈ చట్టం క్రింద తమ పెండ్లిని రిజిస్టరు చేసుకొని, దానివల్ల కలిగే ప్రయోజనాలను పొందే అవకాశం ఉంది. అయితే వారి వివాహంపైన వివరించిన మరతులకు లోబడి వధై ఉండాలి.

5. ఈ చట్టం క్రింద జరిగిన వివాహాన్ని రద్దు చేయాలంటే 1869 లో ప్యాసయిన భారత విడాకుల చట్టాన్ని వర్తింపచేయవలసి ఉంటుంది.

6. ఈ శాసనం క్రింద వివాహ మాడిన అవిభక్త హిందూ కుటుంబ సభ్యుడు తనతండ్రి జాయింటు కుటుంబంలో తనకుగల హక్కులను కోల్పోతాడు.

[దక్షిణభారతంలో ఈచట్టప్రకారం తండ్రి బ్రతికి ఉండగానే అతడు తన భాగాన్ని పంచుకొని వెళ్ళిపోవచ్చు. కాని బెంగాల్ తరితర ప్రాంతాల్లో తండ్రి చిత్తమైతేనే ఈ చట్టం క్రింద వివాహ మాడినవారికి భాగం వస్తుంది.]

7. ఈ చట్టం ప్రకారం వివాహ మాడినవారు దత్తత పుత్రుణ్ణు కోల్పోతారు. అంటే ఈచట్టంప్రకారం రిజిస్టరు వివాహం జరుగొన్నవారికి సంతానం కలగని పక్షంలో మరొకరి కొడుకును దత్తతీసుకొనే అవకాశం ఉండదు. న్యాయశాస్త్రపరిభాషలో ఆకొడుకు వారి స్వంతబిడ్డగా గుర్తించబడి వారి సర్వహక్కులను కలిగి ఉండడు.

8. ఈచట్టంప్రకారం పెండ్లాడినదంపతులకు కలిగే బిడ్డలు-వారు స్త్రీలైనా పురుషులైనా తల్లిదండ్రుల ఆస్తిపై సమానస్వామ్యహక్కును కలిగివుంటారు.

ఈరకంగా తయారు చేయబడిన బిల్లు పార్లమెంటు ఉభయసభలకు చెందిన సంయుక్త సిఫారసుల సంఘ పరిశీలనకు పంపబడింది. సిఫారసుల సంఘం చేసిన సవరణలతో బిల్లు రాజ్యసభలో ఏప్రిల్ 29 వ తేదీన ప్రవేశపెట్టబడింది. రాజ్యసభ దాదాపు పదిరోజులపాటు చర్చించి మరొన్ని సవరణలతో లోక్‌సభకు ఆమోదానికి పంపింది. ఇది ప్రజాసభ ఆమోదాన్ని కూడా పొందవలసి ఉంది. అప్పుడు శాసనంగా అమలులోకి వస్తుంది.

రాజ్యసభ ఆమోదం పొందిన ఈ ప్రత్యేక వివాహాల బిల్లులో ప్రధాన లోపాలు ఉన్నప్పటికీ ఈ బిల్లు ప్రకారం వివాహ మాడగోరువారు తమతమ ప్రత్యేక మతాలకు ఇచ్చిన రక్షణలన్నీ విడనాడవలసిన పనిలేదు.

రెండు: ఈ బిల్లు ప్రకారం వివాహ మాడిన వారికి భారతీయ వారసత్వ చట్టం వర్తిస్తుంది. అంటే ఈ దంపతులకు పుట్టిన ఆడపిల్లలకు కూడా మగ పిల్లలతోపాటు ఆస్తిహక్కు లభించుతుంది.

మూడు: ఉభయుల సమ్మతిపై విడాకు లిచ్చుకోడానికి అవకాశం యివ్వబడింది.

నాలుగు: అన్ని పరిస్థితులలో పుట్టిన పిల్లల హక్కులు గ్యారంటీ చేయబడినాయి.

దేశ ప్రజలందరికీ వారు ఏ మతానికి చెందిన వారైనప్పటికీ ఒకే విధంగా వర్తించే జాతీయ సివిల్ కోడ్ ఉండాలని చాలకాలంగా కృషిచేస్తున్న అభ్యుదయ కాముకులందరూ రాజ్యసభలో ఆమోదించబడిన ఈ ప్రత్యేక వివాహాల బిల్లుకు హర్షామోదాలను ప్రకటిస్తారనేందుకు ఎలాంటి సందేహం లేదు. ఎందువల్లనంటే ఈ బిల్లు పెద్దఎత్తున ఉపయోగపడని విధంగా సంకుచిత పరచడానికి అభివృద్ధినిరోధకులు చేసిన ప్రయత్నాలు చాలవరకు విఫలమైనాయనే చెప్పవచ్చు. ఇందుకు ప్రధాన కారణం సంఘాభివృద్ధిని కాంక్షించే సభ్యులంతా - వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ దృఢనిశ్చయంతో నిలబడి, తమ సవరణలతో బిల్లును ఎంతగానోఅభివృద్ధి పరచారు. పాలకవర్గ పార్టీయైన కాంగ్రెసు తన సభ్యులకు ఈ సమస్యపై వోటింగ్ స్వేచ్ఛను ఇవ్వడంతో అనేకమంది కాంగ్రెసు సభ్యులు సహితం వామపక్షాల వారితో సహకరించి, అభివృద్ధి నిరోధకుల, ఛాందస సనాతనవాదుల ఆటను చాలవరకు కట్టించారు. ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంలో అభ్యుదయ కాముకులైన సభ్యులు అడుగడుగునకు పోరాడవలసి వచ్చింది.

వయస్సు పరిమితి

బిల్లు ప్యాసు కాకుండా ఇంక అడ్డుపడడం సాధ్యకాదనుకున్న అభివృద్ధి నిరోధక సభ్యులు ఈ బిల్లును అందరూ తెలిగ్గా వినియోగించుకోడానికి వీలు లేకుండా వధూవరుల వయస్సును 21 సంవత్సరాలకు పెంచారు. అసలు బిల్లులోనూ, ఆ తరువాత సిఫారసుల సంఘం చేసిన సూచనలలోనూ వధూ వయసు 18 ఏండ్లు వయస్సు మాత్రమే నిర్ణయించబడింది. హిందూ బాలికలు వివాహమాడటానికి 16 ఏండ్లు నిర్ణయించడం కూడా ఎక్కువేనని వాదించిన ఈ సభ్యులు సాధ్యమైనంతవరకూ అంతర్వర్ణ వివాహాలను తగ్గించే దుష్టబుద్ధితో, ఈ బిల్లు ప్రకారం వివాహ మాడేవారికి కనీస వయస్సు 21 సంవత్సరాలుండాలనే సవరణను ప్రతిపాదించి కొద్ది ఓట్లతో గెలుపొందారు. వీరి సవరణకు అనుకూలంగా 57 వోట్లు, ప్రతికూలంగా 52 వోట్లు వచ్చాయి.

అలాగే వివాహమాడటానికి నిషేధించబడిన బాంధవ్యాలుగల స్త్రీ,పురుషులు కూడా ఈ చట్టంక్రింద వివాహ మాడటానికి అవకాశం యివ్వాలన్న సమస్యపై సభలో తీవ్రమైన చర్చ జరిగింది. ముఖ్యంగా దక్షిణ భారతదేశాన్నుండి ఎన్నుకోబడిన సభ్యులు ఈ సమస్యపై గట్టిగా పోరాడారు. దక్షిణ దేశంలో మేనరికాలు సర్వసాధారణం. సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న ఈ ఆచారాన్ని అనుసరించడానికి కొత్తగా ప్రవేశపెట్టబడిన హిందూ వివాహాల, విడాకుల బిల్లు సహితం అవకాశం యిస్తున్నది. ఈ అవకాశమే ప్రత్యేక వివాహాల చట్టం క్రింద వివాహమాడగోరేవారికి ఎందుకియరాదని వారు వాదించారు. దీని విషయమై ప్రతిపక్షసభ్యులు ప్రతిపాదించిన సవరణ సభలో వీగిపోయినప్పటికీ, ఒక అవకాశం కల్పించబడింది. అదేమంటే మేనరికం చేసుకొన్నవారు సహితం ఆతరువాత ఈ చట్టంక్రింద ఈ చట్టం ప్రకారం రిజిస్టరు చేయించుకుని దాని ప్రయోజనాలను పొందవచ్చు.

విడాకుల బిల్లుపై ఘనవిజయం

విడాకుల బిల్లు చర్చకొచ్చినప్పుడు కూడా అతితీవ్రమైన చర్చలు జరిగాయి. విడాకుల బిల్లు అమోదించడమే కాక ఉభయులపరస్పర విడాకులను కూడా అనుమతించాలని సవరణ సహితం 57-45 వోట్లతో సభలో ఆమోదించబడింది. ఇది అభ్యుదయ కాముకులకు మహత్తర విజయమని చెప్పొచ్చు. ఎందుకంటే అనేక ఆసియా దేశాల్లో కూడా విడాకులు మంజూరు చేయడానికి అనేక కఠినచరతులు విధించబడినాయి. ఈబిల్లులో ఏలాంటి మరతులు విధించకుండా ఉభయులు కోరితే విడాకులకు అవకాశం ఇవ్వబడుతోంది.

వివిధ మతాలను, కులాలకు చెందిన స్త్రీ పురుషుల వివాహాయుడకుండా అడ్డుగోడ తీసుకొని రావడానికి ఈ బిల్లులో మరొక అంశం జేర్చబడింది. ఈ చట్టం ప్రకారం వివాహమాడిన హిందూ అవిభక్త కుటుంబ సభ్యుడు జాయింటు కుటుంబం నుండి కెంటనే వైదొలగవలసి ఉంటుంది. జాయింటు కుటుంబాన్నుండి వైదొలగాలన్న నిబంధనాన్ని తొలగించి అది వారివారి యిష్టా యిష్టాలకు వదలి పెట్టాలని పేర్కొంటూ ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది.

బిల్లుపై సుందరయ్యగారి వ్యాఖ్య

ఎన్నో పరిమితులతో కూడుకొన్నప్పటికీ ఈ బిల్లు శాసనమైతే మన సంఘాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడగలదనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

రాజ్యసభలో ఈబిల్లు తృతీయపఠన సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ సుందరయ్యగారు బిల్లుపై తుదిసమాప్తి చేస్తూ ఇలా అన్నారు:

"ఏచట్టంప్రకారం ఎవరు వివాహ మాడినప్పటికీ, ఆశరువాత వారు తమ పెండ్లిని ఈప్రత్యేక వివాహాలచట్టంక్రింద రిజిస్టరు చేసుకొని దానిప్రయోజనాలను పొందడానికి అవకాశం కల్పించబడింది. ఇది నిజానికి ఎంతో అభ్యుదయకరమైన అంశం. ప్రజాసభలో ఈబిల్లు చర్చకు వచ్చినప్పుడు ఈఅంశం బిల్లునుండి తొలగించబడకుండా ప్రభుత్వం జాగ్రత్త తీసుకొంటుందని ఆశించుతున్నా. ఎందువల్లనంటే ఈ అంశాన్ని తొలగించితే యావత్తు బిల్లూ అర్థరహితం కాగలదు.

"ఇక విడాకుల విషయం; వివాహం తర్వాత మూడేండ్ల వరకూ విడాకుల ప్రసక్తి ఎత్తరాదనే మరతు ఉన్నప్పటికీ, ఉభయుల సమ్మతిపై విడాకులకు అవకాశం కల్పించడం అత్యంత అభ్యుదయకరమైన చర్య.

"వధూవరుల వివాహ వయస్సు 18 సంవత్సరాలకుండి 21 సంవత్సరాల వరకు పెంచడం - ముఖ్యంగా మన దేశంలో దారుణం. 18 ఏండ్లవయస్సుకు మేజరై ఆస్తిపై సహా అన్ని విషయాల్లో హక్కును కలిగిఉంటున్న మనదేశంలో ఈ చట్టం క్రింద వివాహం చేసుకోడానికి 21 సంవత్సరాలు నిర్ణయించడం శోచనీయం. అంతర్వర్ణ వివాహాలను సాధ్యమైనంతవరకు అటకాయించాలనే దురుద్దేశంతోనే వయస్సు పరిమితి పెంచబడింది. ప్రజాసభలో ఈ లోపాలను సవరించి వివాహ వయస్సు పరిమితిని 18 ఏండ్లకు తగ్గించుతానని ఆశించుతున్నా.

"సంఘ సంస్కరణకు సంబంధించిన ఈ బిల్లుపై కాంగ్రెసుపార్టీ తన సభ్యులకు వోటింగ్ స్వేచ్ఛ నివ్వడం హర్షించదగినది. బిల్లుపైజరిగిన చర్చలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ధైర్య సాహసాలతో ఇంకా ఇలాంటి సంఘసంస్కరణలను ప్రవేశపెట్టగలదని ఆశించుతున్నా.

హెచ్చరిక

రాజ్యసభలో చాలవరకు అభివృద్ధి చేయబడిన ఈ ప్రత్యేక వివాహాలబిల్లును ప్రజాసభలో నీళ్ళుకార్చడానికి అప్పుడే అభివృద్ధినిరోధకవర్గాలు తీవ్రప్రయత్నాలు సాగించుతున్నాయి. 'అంతర్వర్ణ వివాహాలకు ఈబిల్లుద్వారా మార్గం సుగమం చేయబడింది. గాబట్టి ఇక తమ కులాల 'పవిత్రతకు' భంగం కలిగే ప్రమాదం ఏర్పడిందని, రాజ్యసభలో బిల్లు తృతీయ పఠనం సందర్భంలో మాట్లాడుతూ కొంతమంది సభ్యులు తమ భయాందోళనను వెలిబుచ్చారు. వివాహాల విషయంలో స్త్రీ పురుషులకు సమానమైన హక్కులనిచ్చే ఈ బిల్లుకు ప్రజాసభలో తూట్లు పడకుండాసంఘపురోభివృద్ధిని, దేశ సమైక్యతను కాంక్షించే వారంతా తగిన జాగ్రత్త తీసుకోవలసిన అవసరంఉంది.

వివిధ సాంఘిక మత సాంప్రదాయాలుగల ఇండియాలాంటి విశాల దేశంలో ప్రజలందరికీ ఒకేరకమైన సివిల్ కోడ్‌ను రూపొందించి, దానిని అందరికీ ఆమోదకరంగా చేయడం అంత సులభమైన పనికాదు. అయినప్పటికీ రాజ్యసభ ఆమోదించి,ప్రజాసభ ఆమోదానికి నేడు ప్రవేశపెట్టబడిన ఈ ప్రత్యేక వివాహాల బిల్లు సాధ్యమైనంతవరకు మనదేశంలోని అన్ని సాంఘిక ఆచారాలను ఇముడ్చుకోగలిగింది.

జంపన అండ్ నంది ప్రొడక్షన్సువారి 'మోకం'లో సావిత్రి

నిత్యలాంధ్ర

కథానిక

జమాబంది యాత్ర

శ్రీ యన్. యం. ఖాశిం

వెంకమ్మ కెక్కి కెక్కి ఏడుస్తోంది. కంటినీరు ముడతలుపడ్డ చెక్కిళ్ళపై జల జల కారుతున్నాయి. కురులు గడ్డగూనులా నూనెలేక పిడగట్టి పరికి కంపలాలేచి విచారంగా సూర్యరశ్మి ప్రసరించే కొట్టం చూరువైపు చూస్తున్నట్లు అగుపిస్తున్నాయి. చంటిబిడ్డ చిక్కి కళ్ళమైన స్తనమును నోటనిడుకొని పాలం నోటికందక కింకపెట్టింది. వెంకమ్మ భర్త రంగన్న ఎఱ్ఱటి వెర్రి ముఖమువేసి చూస్తున్నాడు.

పక్కింటి పాపక్క, సుబ్బక్క, శేమన్న, ముత్యాలు మూగారు. జరిగిన దానికి చింతిస్తూ "ఒక్కొక్కరూపోతేయింతేరా! కలిసి కట్టుగా సంఘముతో పోతే లొంగత్తారు" అన్నాడు ముత్యాలు. "అంతేసంటావ్ బావా?" అన్నది పాపక్క. "తప్పక లొంగత్తారు" అన్నాడు సుబ్బన్న.

రంగన్నకి ప్రొద్దస్తమానం కెక్కలు ముక్కలు చేసుకొన్నా రోజుకొకపారి పస్తులుండక తప్పడంలేదు. ఈనిర్భాగ్య కుటుంబానికి అర డజను సంతానం. ఇంట్లో మలేరియా జ్వరాలతో మూలుగులు వినపడుతుంటవి. తెచ్చిన అప్పులే చాలక తన జీవితయాత్రను గురించి రోజూ ఆలోచించేవాడు. చివరకు ఒక ఎకరం బంజరు సాగు చేయడానికి నిశ్చయించాడు. మునసబు, కర్ణాలను ఆశ్రయించి మామూళ్లేదో ముట్టచెప్పుతానని మాటయిచ్చిసాగుచేయనుమకట్టాడు.మరి నేద్యంచేస్తామన్నా ఎద్దులు లేవాయె! తన్వేషలును, పారు, బుట్టతట్టాతీసుకొని రాత్రింపగళ్ళు భార్యభర్తలు కడుపుకు గుడ్డలు బిగించి పావు ఎకరం భూమిని త్రవ్వి సాగులోకితెచ్చి చిత్తవం చేశారు. కాని బస్సంలేదు. పైగా నీటి పారుదల సౌకర్యంలేదు. ప్రక్కన మాత్రము ఒక "పడియంత" ఉన్నది. ఆ గుంతనుండి నీరును "గూడచేట" కొట్టేవాడు. కాని కనికర మెరుగని ఎండ జీడికి పైకు మాడిపోయింది. మళ్ళీమరుసరోజు తన చేటతో పడెకుంతలోని నీరును చల్లి పైకున పచ్చగ చేసేవాడు. ఇలా రోజు తీకటూ ఎండకీ యుద్ధం జరిగేది. చివరకు మూడు తూముల ధాన్యాన్ని పండించేవాడు. భార్యభర్తలు ముక్కెపెముతో మూడు తూముల ధాన్యాన్ని ఇంటిలో పోసుకున్నారు. ఇంటిలో పాసిపోయక మునుపే పన్నులబాధ, దానితో పాటు మామూళ్ళ బాధ ప్రత్యక్షమైంది. సరే; ఎటూ తప్పదనీ ఒక తూము ధాన్యాన్ని అమ్మి పన్ను రెండు రూపాయలు, మామూలు పది రూపాయలు కట్టివేశారు. మిగతా రెండు తూముల ధాన్యాన్ని నిల్వ వుంచుకొని పనులకు పోతూ పస్తులుండడం మానకతప్పని మురిసిపోయారు. అక్కచిక్కిన ముఖములపై పండిన పచ్చటి ధాన్యము కళ తెప్పించినది. పిల్లలకు అన్నము చేసి యిచ్చి తమ మామూలు ప్రకారము గంజి త్రాగి వారు. పండిన ధాన్యాన్ని యిలా గడవుచుండగనే గ్రామ మునసబు వచ్చి అక్రమముల భూమిసాగినందులకు ప్రభుత్వమువారు పాతిక రూపాయలు పెనాల్టీ వేశారనీ అది తప్పదనిచెప్పాడు. రంగన్న గుండె ఆగిపోయేటంత పని అయింది. ముఖంపై రక్తం లేదు.

కెక్కలు ముక్కలు చేసుకొని కష్టించి పండించినపంటను కాజేయడం! మునసబుతో తప్పించమని మొరపెట్టుకున్నాడు. మామూలు ముట్టిన మునసబు పెనాల్టీ కట్టనిదీ వీలుకాదని తేల్చివేశాడు. వున్న ధాన్యమును, మంచమును, కించమును జప్తుచేసి తీసుకెళ్లాడు. రంగన్నకు ఏం చేయాలో తోచలేదు. అందరినీ సలహాలడిగాడు. ఇది చిన్న ప్రతివారూ తకరారు జమాబందిరోజు అర్జీపెట్టమనీ, జమాబంది ఆఫీసరు పెనాల్టీ కొట్టివేయవచ్చు అని సలహాలు చెప్పేవారు. సరే తకరారు జమాబంది రోజుకు ఎదురుచూడడం ప్రారంభించాడు. అది దగ్గరకు రానూ వచ్చింది.

రంగన్న జమాబందిరోజే ప్రయాణానికి కావలసిన సమాహారం ప్రారంభించాడు. చీకి చినిగివున్న తనపాత పాగను బయటికి తీశాడు. తెగిన చెప్పులజతకు కలమంద వారతో కట్టి ముడివేశాడు: భార్య వెంకమ్మ భర్తకు పనులగొట్టిన జొన్నసంకటి కిలివేసి తండి సద్దికట్టింది. తకరారు జమాబంది రోజుతనధాన్యం, కుంచం,మంచం కష్టం దని ఆశించింది. రంగన్న సంతోషంతో బయలుదేరివెళ్లాడు. దారిలో తనలాంటి వారెందరో జత అయ్యారు. వివిధ రకములైన పన్నులు, పెనాల్టీలు పడి తనలాగే యాత్రసాగించేవారి కష్టగాథలు వింటూ తాలూకా కేంద్రం చేరాడు. జమాబంది ఆఫీసు తన పెనాల్టీ పన్ను తగ్గించి తన ధాన్యమును వాపసు యిప్పిస్తాడని గట్టిగా నమ్ముకున్నాడు. దొరవారికి తప్పకుండా దయవస్తుందని ఆశించాడు. అంతే కాకుండా యీ జమాబందికి జిల్లా కలెక్టరు దొరవారు వచ్చారట. అందువల్ల పెద్ద దొరవారికి తప్పకుండా దీదలపై దయవుంటుందని ఆశించాడు. యిలా ఊహలతో సౌధాన్ని నిర్మించుకుంటూ కాలూకా ఆఫీసులో ప్రవేశించి కలియచూశాడు. తహసిల్దారు రెవిన్యూ ఇన్సపెక్టర్లపైన, రెవిన్యూ ఇన్సపెక్టర్లు మునసబులు కరణాలపైన, మునసబు కర్ణాలు తలార్లపైన దబాయింపులు, చురచురలు చూస్తూ విస్తుపోతున్నాడు. కొనుక భాగమున తెల్లటి గుడ్డల వ్యక్తి కచ్చి "అరే! తలారీ యిటురారా!" అని రంగన్నను పిలిచాడు. పాపం రంగన్న పిలచిన తడవుగా దగ్గరకు వెళ్ళి "నేను తలారిని కాదు దేవరా! యేమైనా పనివుందా దేవరా" అని వినయంగా అడిగాడు. ఆ తెల్లగుడ్డల వ్యక్తి అహంకారంగా పెత్తితై ఒక పెద్ద కాగితాల మూట పెట్టి ట్రావెలర్సు బంగళా దగ్గరకు పదవోయ్ అన్నాడు. తన భద్దిని చంకన వేసుకొని నడచివచ్చిన మార్గాయాసంతో గొణుకుంటూ బంగళా చేరి దస్తరము పడేశాడు. అక్కడ దొరవారి బస అయివుంటుందనేది చూస్తేనే అగుపిస్తుంది. స్నానానికి నీరుతాజేవారు వంటచేసేవారు, కనులు కొట్టేస్వీపర్లు, పంకాలు విసిరేపనివాళ్ళను చూస్తేయిది జమీందారు వెళ్లియుల్లలా తనిపించింది రంగన్నకు. తన పద్ది సంకటి తిందామని ప్రక్కబావిదగ్గరకు వెళ్ళి పద్దిమూట విప్పి తింటూ తన పెనాల్టీ వ్యవహారం జ్ఞాపకం చేసుకున్నాడు. వెంటనే రెండు గుక్కల నీరు త్రాగి బయలు దేరాడు. అర్జీ వ్రాయమని ఒక కర్ణము దగ్గరకువెళ్ళి చీవాట్లుతిన్నాడు. తనలాగే వచ్చిన ఒక వ్యక్తిని అడ్డ

(మిగతా 6 వ పేజీలో)

శాంతి మహాసూక్తం

బీర్నీడీ విజయదత్

జీవన బృందావనిలో
ఎపుడూ సుడిగాడుపులే!
చావూ బ్రతుకులమధ్యన
ఎవేవో ఏడుపులే!
ధనాధికుల జనాధిపుల
దారుణ దౌర్జన్య హేల
మారణ సమరజ్వాలా
మాలగ మారింటివేళ!
పరరాజ్య దురాక్రమణ
వాంఛాసంఘర్షణలో
రగిలిన యీ నిప్పుకొండ
జగత్తునే దహిస్తుంది!
కల్పాంతము లెన్నియెన్ని
గడచినవో యీ నాటికి
కాని ఇంత భీభత్సం
కాన్యపి ఏ నా జరుగదు!
మృత్యు విజయసాధనకై
ముందుకుసుకు నరజాతిని
ఆ రాక్షసికే ఆహుతిగా
చేస్తున్నది రాజనీతి!
విజ్ఞాన వికాసంతో
ఎంత ప్రగతి సాధించామో
అంతకంత కధికంగా
క్రౌర్యం గాండ్రించుతోంది!
ఈ సమర మహావహ్నికి
హైడ్రోజన్ శిఖాజిహ్వా!
ఆ నాలుక సాగిందా!
అంతా భస్మీపటలం!
అణుబాంబులు, H. N. బాంబులు
అపీ, యిపీ అన నేటికి
మానవహంతలు పట్టని
మారణయంత్రాలు లేవు
కత్తులు దూసే ఈర్ష్యలు
కుత్తుకలు కోసే ద్వేషం
ఈ దురంత యుద్ధానికి
నిర్మత, విపటలాంధనాలా!

ప్రత్యణువూ, వికసించిన,
ప్రాణం తొణికిసలాడిన,
చల్లని సౌందర్యసృష్టి
వల్లకాడు కానున్నది!
తరతరాల తరబడిగా
పెరిగే మన నాగరికత
కనుమూసీ, తెరచేలోగా
వినాశనం కాబోవును!
పాలపాప పెదవిమీద
పసినవ్వులు కనబడవిక
సంతోషస్రుతిలో మానవ
సంగీతం వినబడ దిక!
నిర్జనమై బ్రహ్మాండము
నీలితెరలు కప్పుకొనును!
కాలచక్రగతులు మారి
కాళరాత్రి మిగులుతుంది!
వాసంతజ్యోత్స్నాహాసం
హేమంతపు హైమ విలాసం
గ్రీష్మం విలువా-వర్షం చలువా
మనసంతతి ఇక చూడదు!
విలయరౌద్రమృత్యుశక్తి
విధ్వంసన హస్త మెత్తి
అసంత చైతన్యధార
ఆపోశన పట్టుతుంది!
రారాజుల రాకాసుల
రణదాహం, ధనమోహం
జనరక్తాస్వాదనతో
వల్లకాడే మిగిలిన మిగి!

అయ్యో! మానవులారా!
అట్లాగే నిలుచున్నారా!
సంగరకీలావళిలో
క్రుంగి కూలిపోతారా?
ఉమ్మడిగా మనమంతా
ఉమ్మడివేసినా చాలును
సంగ్రామపు కాటుచిచ్చు
చప్పగ చల్లారుతుంది!
మన ఐక్య ప్రస్థానం
ఘనవిస్ఫన శంఖారావం
మత్తిల్లిన రణప్రియుల
మనస్సులో సింహస్వప్నం!
అత్యల్పుల కెంత మారణాయుధ సంపత్తి ఉన్న
మనమేగా సైనికులం!
మరెందుకీ సమాకులం?
రాళ్ళు పగులవేయు కూలి
మోళ్ళను పూయించు మాలి
రైతులు, కూలులు, పతితులు
బాధితులూ, బంధితులూ
పల్లీయులు, పట్టణవాసులు
విద్యార్థులు, విజ్ఞానులు
యువయోధులు, మహారథులు
ఏకమై, ఒక మహాలోకమై
శాంతిధ్వజమెగరేస్తే
ఒకరిగ్గరు యుద్ధోన్మాదుల
కొళ్ళు పెరిగి ఏంలాభం?
నరజాతగతి నొక్కటౌతి

స్మరించండి, ప్రజావైరి
హిట్లరాది మహమ్మారు
లేమాత్రం జయించారు?
మానవతేజప్రగతికి
పశుత్వ ముజ్జీకాదు!
సూర్యగోళచండద్యుతి
కాఱుమబ్బు తుడువలేదు!
ఓహో మానవులారా!
భూమండల రవులారా!
ఈ యుద్ధజ్వాలాశిఖ
ఒకసారిగ ఆర్చేయను
సామ్యభావనా మేఘాలు
శాంతిజలం కురిస్తేచాలు!
క్రాంతి కావాళం మోగిన
శాంతికేతన మ్మాగిన
రాచరికపు బొగతోపాటుగ
రణాగ్ని అణగారుతుంది!
నరులారా! శాంతిశిఖరి
నగ్రభాకే నిర్భయులారా!
విద్యుజ్జలపాతంలా
కదనమనే మహానరక
కవాటాలు మూసివేసి
శాంతిస్వర్గ సింహద్వారం
తెరుద్దాము! తరలి రండి!
నియంతలను, నిశాటులను
నిలవేసే, శిక్షిద్దాం!
ప్రమాదాల కెరమైపోయే
సమాజమును రక్షిద్దాం!
ఈరణ మిట్లే ఉందా
మారణ మన్నది ఖాయం
మానవజాతీయతకే ఇది
మానని పెనుగాయం!
శాంతిస్వర్గ సింహద్వారం
తెరుద్దాము! తరలి రండి!
భావి అమోఘయం కాచు
[illegible]!

N. C. Z.

స్నో ప్రోసెస్డ్

స్కిమ్డ్ మిల్క్ పౌడర్

శ్రేష్టతకు, మంచి ప్యాకింగుకు మిక్కిలి ప్రసిద్ధి, ప్రజాదరణ గాంచిన పాలగుండ. అందరుసరి సమదాయుల ద్వారా ధారాళంగా సక్రమంగా లభిస్తుంది. అతి సరసమైన ధరలకు అమ్మబడుతున్నది.

ఉత్పత్తి చేసేవారు:

నేషనల్ కో ఆపరేటివ్ జూనివల్ సర్ కూప్ - సెంట్రేల్ ఆమ్స్టర్ డామ్ (హాలెండ్)

80 ఫ్యాక్టరీలను కంట్రోలు చేస్తూ, పాలనుండి తయారయ్యే వస్తువులను సంవత్సరమునకు 88,840 టన్నుల చొప్పున ఉత్పత్తి చేసే బ్రహ్మాండమైన సహకార సంస్థ.

ఇండియాకు సోల్ ఏజంట్లు:
టి.టి. కృష్ణమాచారి & కో,
మద్రాసు, బొంబాయి,
కలకత్తా, ఢిల్లీ.

రత్నపుష్పవేదనం

(WITH CALCIUM & GOLD)

సుర్మా ము మొదల

నీటి వసరులులేక కావలితాలూకా గ్రామాల దుస్థితి

పాతుపడిన బావులు, చెరువులు: ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

ప్రజలు ఆందోళన కావించాలని రైతుసంఘ విజ్ఞప్తి

నెల్లూరుజిల్లా కావలి తాలూకాలో గ్రామాల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగావుంది. చెరువులు, బావులు మరమత్తులు లేక పాడుపడి వున్నాయి. నీటివసర్లు శూన్యం. గ్రామాలలో మంచినీటి సదుపాయాలులేవు. ప్రజలకు త్రాగేందుకు నీరు లేదు. ప్రభుత్వం వెంటనే మరమ్మత్తులకు పూనుకోకపోతే యీ సంవత్సరం నాట్లు సకాలంలోకావు. గత సంవత్సరం వలెనే కావలి తాలూకా ప్రజలు కరువుకాటకాలవలన యీ ఏడు కూడా వలస పోవలసి వస్తుంది. ఇట్టి దుర్భర పరిస్థితి నుంచి తప్పించేందుకు ప్రభుత్వం వెంటనే కదలాలనీ, ప్రజలు ఆందోళన చేయాలనీ నెల్లూరుజిల్లా రైతుసంఘ కమిటీ సభ్యులు శ్రీ షేక్ ఖాసింగారు కోరుతున్నారు.

కావలి తాలూకాలో కాలువలు, చెరువులు, కుంటలు, చెరువులు పుట్టిన నాటినుండి కొన్ని గ్రామాల్లో మరమ్మత్తులు లేనేలేవు. కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో కూడ మిగిలియున్నవి కూడ పూడి పోతున్నాయి. గత సంవత్సరము ఊట కాల్వలు కొద్దో గొప్పో తరి పొలాలకు పూటకాల్వల నీరు అందదు. రైతులెంత ప్రయత్నించినా సాధ్యంకాని పరిస్థితులు యేర్పడుతున్నవి. ఈ తాలూకాకు సంబంధించినంతవరకు తక్కువఖర్చులో ఎక్కువ ఫలితంలభించే నీటి వనర్లు ఎన్నో ఉన్నాయి. రైతులు కనివిని యెరుగని, ఇక్కట్లకు లోనయ్యారు. మోపాడు ప్రాజెక్టు క్రింద నాలుగు గ్రామాలు, సంఘంప్రాజెక్టుక్రింద రెండు గ్రామాలు యీ తాలూకాలో సాగు చెయ్యబడుతున్నాయి. వర్షాధారంపై నిండే చెరువులపై ఆధారపడి యితర గ్రామాలలో సాగుచేస్తున్నారు. కాని సముద్రతీరంలో మారగాయలు, మిర్చి మున్నగునవి దొరువులు త్రివ్వి, వాట నీటితో పెంచబడుతున్నాయి. సకాలములో వర్షము పడనిచో ఈ తాలూకాలో అంతా కరువు ప్రత్యక్ష మవుతుంది. గత రెండు, మూడు సంవత్సరములుగా వర్షాభావంచేత తాలూకాలో పంటలులేవు. అనేకగ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దాదాపు 20 లేక 30 సంవత్సరములనుండి ముఖ్యముగా యీనాం, శోత్రిం, శివారు, గర్భ ఖండ్రికగ్రామాల్లో చెరువులుమరమ్మతులు లేనందువల్ల పైర్లు ఎండిపోయి బొందు కోసుకొన్నారు. చెరువులో నీరు ఎండి పోయింది. రైతుసంఘం, కమ్యూనిస్టు పార్టీద్వారా తాలూకాలో చెరువులు, బావులు, మరమ్మతులు చేయించమని అర్జీలు, రాయబారాలు, ఆందోళన చేయడం జిల్లాకలెక్టరువద్దకురాయబారం పోయి చెఱువులు మరమ్మత్తులు చేయించకపోతే చెరువులు క్రింద పంటలు పండించుకొని బ్రతుకలేరని చెప్పడం జరిగింది. దాని ఫలితంగా బోగోలు ఫిర్కాలో చింతలగిరివారి ఖండ్రిక, భాస్కరవారి ఖండ్రిక, సుందరగిరివారి ఖండ్రిక, అనంతబొట్లవారి ఖండ్రిక, యజ్ఞనారాయణపురం, గుర్వాలెడ్డిపాళెం, ఆదిరెడ్డిపాళెం, బక్కపల్లి గూడూరు, నాగులవరం, మొదలగు గ్రామాలలో ఎస్టిమేట్సు వేసుకపోయారు. ఇదే విధంగా తాలూకాలో అన్ని ఫిర్కాలలో ఆందోళన జేసిన గ్రామాల్లోఎస్టిమేట్సు వేసుకపోయారు తక్కిన గ్రామాలకు రైతుల ఆందోళన ఫలితంగా చెరువులు ఎస్టిమేట్సు వేయమని అర్జీలు వచ్చినా సూచూస్వి యివ్వలేదనిజాగుచేస్తున్నారు. శోత్రిం,ఇనాం గ్రామాల్లోని చెరువులు రిపేర్లుకేవు. అందువల్ల సాగయ్యే కొద్దిపొలిభూమి కూడ సక్రమంగా పండుటలేదు. పండినా ఎండినా రైతాంగంవద్ద శిస్తులు పడకపులవరి నిర్బంధంగా వసూలుచేస్తున్నారు. చెరువులురిపేర్లు చేయించమని, పంటలు పోయాయి రిమిషను యివ్వమని అడిగితే మాకేం సంబంధంలేదు ప్రభుత్వాన్ని అడుగమంటున్నారు. ప్రభుత్వ ఆఫీసర్లను కెబ్బుకొంటే ఇదాదా ర్లవద్ద కెళ్ళమంటారు. రైతాంగం కష్టాలు ఆదాయాలు నిరాకరించుటచే అనేక యిక్కట్లకు గురౌతున్నారు. గుర్వాలెడ్డిపాళెం, యజ్ఞనారాయణపురం, చింతలగిరివారి ఖండ్రిక ప్రాంతాలలో [illegible] యకరంవుంటే [illegible] శిస్తు వసూలుచేస్తున్నారు. యిదేమని అడిగితే పురాతనంనుండి ఆనవాయితీగా వస్తున్నదని [illegible] శిస్తు [illegible] కాలువ కల్పుకొని అడిగితే యినాం శోత్రియందార్లు చెరువులు బాగుచేయించమని ప్రాపయిటరులకు రిజిష్టరు నోటీసులు యిచ్చాము. వారు చేయించకుంటే ప్రభుత్వమే చేయించి అడ్డుబాటుకొనెదమని అనేక సార్లు చెప్పారు. కాని యింతవరకు గతిలేదు. మంత్రులు శెలవిచ్చినా ఆఫీసులలోని కాగితాలు కదలుటలేదు. త్వరలో శోత్రియంయినాందార్లు రైతులకు రక్షణ కల్పిస్తూ, చెరువుల మరమ్మత్తులు ప్రభుత్వమే చేయించేందుకు వీలుగా చట్టం తీసుకు వస్తామని మంత్రులు శెలవిచ్చినా ఆచరణలో ఏమీ జరుగలేదు.

ఈ గ్రామం పెదపట్టని రాజాగారికి సంబంధించినది. ఈ మధ్య గ్రామ రైతుసంఘ నాయకుడు శ్రీ వేరం శేషారెడ్డిగారిని రాజాగారు ముద్రాము పిలిపించి "మీరుకట్ట వలసిన శిస్తుడబ్బు మీరూ, గ్రామస్థులు వసూలుచేసి శిస్తుకట్టినట్లు మా గుమస్తాలవద్ద రసీదులు వ్రాయించుకొని, ఆ డబ్బులో గుమస్తాల జీతాలిచ్చి మిగిలిన డబ్బుతో మీరే మరమ్మత్తులు చేసుకోమని రాతికట్టడంకు రైతులు బండ్లతో ఉచితంగా రాయితోలిస్తే మేమే రాతికట్టడం తూములు వగైరా బాగుచేయించెదమని"చెప్పారు. అర్జీలు అంగీకరించి గ్రామస్థులు సుమారు రు 600 రూపాయలకు మరమ్మత్తులు చేయించగా తీరా మరల పనినిల్చి మాకు రావాల్సిన డబ్బు కట్టమని హుకుం జారీచేశారు.

రైతులవత్తిడికి తట్టుకోలేక ప్రభుత్వం చేయించిన ఎస్టిమేట్లకు గవర్నమెంటు అంతేడబ్బు యినాందార్లవద్ద వసూలు చేస్తారని, లేక అంత డబ్బుకు ప్రాప్రయిటర్లు చేయించాల్సి వస్తుందని, యినాందార్లుతెల్సుకొని ఆదిరెడ్డిపాళెం, గుర్వారెడ్డిపాళెం, సుందరగిరివారి ఖండ్రిక గ్రామాలచెరువులను తాత్కాలికంగా కట్టమీద మట్టి పోయిస్తున్నారు. ఇక యే మాత్రంనాలుగు చినుకులు పడినా మట్టి అంతొప్పుధారాగాపోతుంది. తాలూకాలో నున్న ముఖ్యమైన చెరువులను మరమ్మతులుచేయించమని అర్జీలు పంపుకొన్నప్పటికిఅవి యే గంగలో కలుస్తున్నాయో ఎవరికీ తెలియదు. ఈ మధ్య తాలూకాలో బోగోలు, కావలి, జలధంకి, చిన్న అన్నబూరు ఫిర్కాలలో ముఖ్య చెరువులకు ఎస్టిమేట్లు వేసుకు పోయారు. ఎన్నిసార్లు, మహజర్లు, రాయబారాలు నడిపినప్పటికి ప్రభుత్వంవారికి శ్రద్ధలేదు. పేరుకుమాత్రం ఎస్టిమేట్సు వేసుకు వెళ్ళారు. రైతులకు కండ్లనీరు తుడిచేందుకు తాలూకాలో అనేక గ్రామాల్లో మైర్లు పండినంతవరకు వర్షముంటేనే పంటలు పండుతాయి. లేనిచో శూన్యం. ఇక గవర్నమెంటు శోత్రియం, యినాం గ్రామాలచెరువుల పరిస్థితులు ఆధ్వాన్నంగా వుంటే యిక మంచినీటి బావుల పరిస్థితి చెప్ప నవసరంలేదు.

మంచినీటికి ఘనా ఆగచాట్లు పడుతున్నారు. భాస్కరవారిఖండ్రిక గ్రామంలో రైతులే పీలు జేసుకొని ఒక బావిని త్రవ్వుకొన్నారు. ధనాభావంచే కట్టుకోలేకపోయారు. యజ్ఞనారాయణపురం గ్రామంలో మంచినీటిబావిలేక 1½ మైలు దూరంలోవున్న గుర్వారెడ్డిపాళెంపోయి ఒక రైతు బావిలో నీరు తెచ్చుకోవాలి. వారు యిష్టముంటే తెచ్చుకొనిచ్చెదరు. లేనిచో తేనివ్వరు. అనంతబొట్లవారి ఖండ్రిక, సుందరగిరివారి ఖండ్రికగ్రామస్థులకు హరిజనులకు బొట్లగా మంచినీటి బావులులేవు. అర్జీలుద్వారా ఆందోళన చేయగా భాస్కరవారిఖండ్రిక, అనంతబొట్లవారిఖండ్రిక గ్రామాలలో మంచినీటిబావులు శాంక్షనుచేశారు. కాని ఇవి ఏనాడోతాతలనాడు మంజూరైనా యింతవరకు తవ్వేదిక్కులేదు.

బోయలపాడు గ్రామం

ఈ గ్రామ మహాజనులు 40 కుటుంబీకులుంటారు. అనేక సంవత్సరాల తరబడి మంచినీటి బావికొరకు అర్జీలు పంపుకొన్నా దిక్కులేదు. చెరువులో నీరున్నంతకాలం ఆనీరుతెచ్చుకొనెదరు. ఈ నీరు త్రాగినందున కండ్ల జబ్బులొస్తుంటాయి. ఎండాకాలంలో నీరు ఎండిపోయినప్పుడు అక్కడక్కడ చెలమలు త్రవ్వుకొని ఆ నీటిని తెచ్చుకొనేందుకు ½ మైలు, మైలు దూరం పోవాలి. వేకువన లేచి క్యూపద్ధతిలో తెచ్చుకోవాలి. మేనెల 25వ తేదీ జమాబంది జరుగునప్పుడు ఒక అర్జీ జమాబంది ఆఫీసరుకు యివ్వడం జరిగింది. మరొక అర్జీ జిల్లా కలెక్టరుకు యింకొకటి పార్లమెంటుసభ్యులు శ్రీ మంగళగిరి శానాదానుద్వారాధర్మర్జీకిపంపుకున్నారు. ఇదే విధంగా తాలూకాలో ఆదిరెడ్డిపాళెం, బోడసుండిపాడు వగైరా గ్రామాల ప్రజలు యిబ్బంది పడుతున్నారు. ఎక్కువలోతైన బావిలో నీరుంటే బావి ఒకటుంది. ఈ బావిలో నీరు త్రాగితే నాలుకపుపులు వస్తుంటాయి. ఈ బావినిబాగు కట్టించడంగాని, మరొక బావినిగాని త్రవ్వించాలని ప్రజాందోళన చేస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితులలో రైతు కూలీల స్థితి కుటుంబ పోషణ దుర్భరంగా వుంది. తాలూకాలోనున్న చెరువులు, బావులు యితర జలధారములు సూచ్యగ్రములు లేకుండా పడున్నాయి. ప్రభుత్వం వెంటనే మరమ్మత్తులకు పూనుకోకపోతే ఈ సంవత్సరం నాట్లు సకాలంలోకావు. ప్రజలు, గడచిన కరువుకు యితర ప్రాంతాలకు వలస పోయినట్లు పరప్రాంతములకు పోయే గతి పడుతుంది. ప్రభుత్వం వెంటనే కదిలి, బావులు, చెరువులు మరమ్మత్తులు చేయించాలని కావలి తాలూకాను సంక్షోభంనుండి కాపాడాలని ప్రజలు ఆందోళన సాగిస్తున్నారు. సాగుకు లాయకైన శివాయి బంజరు, పేద రైతు కూలీలకు యివ్వాలని మైనరు యిరిగేషను స్కీములో యీ తాలూకాను చేర్చి ప్రభుత్వాన్ని కదిలించకపోతే మనం అధోగతి పాలగుచున్నాము. కావ తాలూకా ప్రజలంతా రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా కలిసి అందరు అభివృద్ధికాముకులు, అన్ని పార్టీలవారు, మేధావులు 'రైతు' కూలీలంతా ఆందోళన చేయాలని కోరుచున్నాము.

జంపన అండ్ నంది ప్రొడక్షన్సువారి 'మేనరికం'లో సావిత్రి, రేలంగి

మహారాష్ట్ర రైతాంగంలో నూతనోత్సాహం

1 లక్షా 30 వేల సభ్యత్వంతో పురోగమిస్తున్న రైతు ఉద్యమం

[విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి]

నాసిక్, జూన్ 8

మహారాష్ట్ర కిసాన్‌సభా, షేత్ కారీ సభా రెండూ ఐక్యం కావడంతో యీనాడు మహారాష్ట్ర రైతాంగంలో నూతనోత్సాహాన్ని ఇనుమడింప జేసింది. ఒక్క సంవత్సరం కాలంలో రైతుసంఘ సభ్యత్వం 5 వేలనుండి 1 లక్ష 30వేలకు పైగా పెరిగి రైతు ఉద్యమం పురోగమిస్తోంది.

గడచిన సంవత్సరం కాలంలో మహారాష్ట్ర రైతు వుద్యమం పురకలు వేస్తూ ముందుకు సాగుతూవచ్చింది. గత సంవత్సరం మొత్తంమహారాష్ట్రంలో రైతుసంఘ సభ్యత్వం కేవలం 5 వేలు మాత్రమే. మహారాష్ట్రంలోవున్న వుద్యమానికి తగిన సభ్యత్వం కాకపోయినా, వుద్యమం ఎంత నిర్మాణహీనంగా వున్నదో ఈ స్వల్ప సభ్యత్వం సూచిస్తుంది. కాని ఈ ఏడాది జరిగిన మహాసభ నాటికి ఆ సభ్యత్వం 1 లక్ష, 30 వేలకు పెరిగింది. దీనినిబట్టే వుద్యమం ఎంత త్వరితంగా పురోగమిస్తున్నదో తెలుస్తుంది.

కిసాన్‌సభ, షేత్‌కారీసభల ఐక్యం

ఉద్యమం పురోగమనానికి విశేషంగా తోడ్పడిన మహత్తర విషయం ఒకటి వున్నది. మహారాష్ట్రంలో రైతాంగంలో విశేషమైన పలుకుబడి గల పెజంట్సు అండ్ వర్కర్సు పార్టీ నాయకత్వాన వున్న షేత్‌కారీ సభ (రైతుసంఘం) పూర్తిగా మహారాష్ట్ర కిసాన్ సభలో లీనమైపోయింది. ఇందుకు 6 నెలలగా అఖిలభారత కిసాన్‌సభ, మహారాష్ట్ర కిసాన్ సభల పక్షాన శ్రీయుతులు నందూరి ప్రసాదరావు, సర్దేశాయ్, మాధవరావ్ గయిక్వాడ్, శ్యామ్‌రావ్ పరులేకర్‌గార్లు పెజెంట్సు అండ్ వర్కర్సు పార్టీతో సంప్రదింపులు, చర్చలు జరుపుతూ వచ్చారు. వీటి ఫలితంగా అనేక జిల్లాలలో పెజెంట్సు అండ్ వర్కర్సుపార్టీ స్థానిక శాఖలు కిసాన్‌సభలోచేరి పని చేస్తూ వచ్చాయి. చివరకు మొత్తం పార్టీగా మహారాష్ట్ర మంతటా జేరుటకు పెజెంట్సు అండ్ వర్కర్సుపార్టీ నిశ్చయించుకొని' కాన్ఫరెన్సు జరుగుతూ వుండగానే జేరటంజరిగింది. మహారాష్ట్రంలో రైతు వుద్యమం బలీయంగా పెరగటానికి ఇది ఎంతో అవకాశాన్ని కలిగిస్తున్నది.

ఐక్యక్షామ నివారణ సంఘం ఆదర్శ కృషి

గత సంవత్సరంలో మహారాష్ట్ర కిసాన్‌సభ గణనీయమైన కృషిచేసింది. నిరుడు మహారాష్ట్రంలో భయంకరమైన కరువు దాపరించింది. ఈ సందర్భంలో ఐక్యక్షామ నివారణ సంఘాన్ని వివిధపార్టీలు, సంస్థలతోఏర్పరచుటానికి ఆసంఘం పక్షాన క్షామనివారణ నిధిని వసూలు చేయడానికి రైతు సంఘాలు విశేషమైన కృషిసాగించాయి. ప్రభుత్వాలకు చెందియున్నది. ఈ చెరువును నిర్మిస్తే ఆ గ్రామంలోవుండు కౌరిజనులు, గొల్లలు సుమారు 30 మంది ఇండ్లు ఖాళీ చేయవలసి వస్తుంది. పైచెరువు నిర్మాణ కార్యక్రమమంతా చాలమట్టుకు రహస్యంగానే జరిగినది. యిప్పుడిప్పుడే బయటపడినందున ములకలేరు తదితర గ్రామాల రైతాంగమునకు ఇది జీవన్మరణ సమస్యగా తయారై తమ వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియ చేయుచున్నారు. తాలూకా రైతు సంఘము కూడా ఆనుప్పల్లి వద్ద చెరువు నిర్మించడం వల్ల వేలాది ప్రజలకు నష్టము కలుగునని యిచ్చట చెరువు నిర్మించే కార్యక్రమము విరమించాలని వలసవదగా తెలియ చేసినది.

తాలూకా రైతాంగము కూడా అనేక కుటుంబాల జీవనానికి విఘాతం కలిగించే ఈ సమస్యను తమదిగా భావించి ములకలేరు తాలెర్గ్రామాల రైతాంగమునకు అండగా నిలచి ప్రస్తుతము ప్రభుత్వము తలపెట్టిన ఆనుప్పల్లి చెరువు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చెరువులకు ఊటకాలువే చేసారని కాలువ స్కీము, విద్యుచ్ఛక్తి తమ సమస్యల్ని విస్మరించి నిలచిన ప్రభుత్వముపైన ప్రజాస్వామ్య పద్ధతిలో తమకొరకు పోరాడసిగా తాలూకా [illegible]

కల్యాణదుర్గం తాలూకాలో రాయలకాలంనాటిచెరువులు

మరమ్మతులులేక పంటలనష్టం

వేదవతినదినుండి కాలువలద్వారా చెరువులకు నీరు అందించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని సూచనలు

అనంతపురంజిల్లా కల్యాణదుర్గం తాలూకాలో చెరువులు మరమ్మతులులేక సరిపడినంత నీరు నిల్వక పంటలు దెబ్బతింటున్నాయనీ, వేదవతి నదినుండి కాలువలు త్రవ్వినచో 8 పెద్దచెరువులకు నీరు సరఫరా అవుతుందనీ, కపిలబావులకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసినచో అధికోత్పత్తికి తోడ్పడుతుందనీ, కొద్దిమంది భూస్వాముల ప్రయోజనాలకోసం రు 77000 ఖర్చుచేసి అనుప్పల్లి చెరువు నిర్మించడం అనవసరమనీ వ్యాసకర్త శ్రీ పి. యస్. శర్మగారు దిగువ వ్యాసంలో వివరించారు.

అనంతపురం జిల్లా కల్యాణదుర్గము తాలూకా నీటివసరుల విషయములో అన్నివిధాలా వెనుకబడివుంది. రాయల కాలములో నిర్మించిన కొన్ని చెరువులు తప్ప మరేవిధమయిన బలధారములు బొత్తిగాలేవు. అందుచే ప్రతిసంవత్సరం కరువుకాటకాలకు గురిఅయి నేలకొలది రైతాంగం విపరీతమయిన బాధలను అనుభవిస్తూంది. కేవలం వర్షాధారముపైఆధారపడి జీవించాల్సిందే. ఉన్న చెరువులలో కూడా మలయనూరు, కంబదూరు, ములకలేడు చెరువులు మాత్రమే పెద్దవి. మిగతా చెరువులన్నీ 200 ఎకరాల భూమికికూడా నీరు సమృద్ధి చేయలేవు. పై చెరువులు నిర్మించిన నాటినుండి నేటివరకు 200 సంవత్సరాల బ్రిటిషువారి పరిపాలనలో గాని, 7 సంవత్సరాల కాంగ్రెసు ప్రభుత్వపు హయాములోగాని మరమ్మతులు లేక చెరువులు నిండిన సంవత్సరము కూడా పంటలకు మేరకాలకు, పక్కన పంటలు ఎండిపోయి రైతాంగం విపరీతమయిన నష్టాలకు గురి కావలసి వచ్చుచున్నది. కాంగ్రెసు ప్రభుత్వపు హయాములో కల్యాణదుర్గం తాలూకాలో "[illegible] శ్రీ కొంతుగారు రెవిన్యూ మంత్రిగా యున్నప్పుడు ప్రాథమిక పరిశీలన [illegible] తాలూకాకు ఎక్కువ నీరు లభించదు. అందుచే రైతాంగం తాలూకాకు ఆనుకుని వైనూరు సంస్థానపు పరిధిలో ప్రవహించే వేదవతి నదిగుండి ప్రస్తుతము ఉన్న చెరువులకి కాలువల ద్వారా నీరు పట్టాయి చేయవలసినదిగా ఆందోళన చేయుచున్నారు. ఈ విషయంలో ఉమ్మడి చెరువుగాను ప్రభుత్వంలో శ్రీ కొంతుగారు రెవిన్యూ మంత్రిగా యున్నప్పుడు ప్రాథమిక పరిశీలన [illegible] దనియు, పరశురాంపురమునకు దగ్గరిలో నుండు నారడోపురం దగ్గరో లేక కత్వశేబీరనహళ్ళి దగ్గరో కాలువ ప్రారంభించిన, కల్యాణదుర్గము తాలూకాలోని, (1) మలయనూరు, (2) ములకలేడు, (3) తిప్పనపల్లి, (4) కుందుర్పి, (5) నిజబళ్ళి, (6) బసాపురం, (7) అపిలేపల్లి, (8) కంబదూరు చెరువులకు నీరు సమృద్ధి చేయవచ్చునని పరిశీలన చేసిన అధికారులు తెలియజేసారు. కాని రైతాంగం ఎంతఆందోళన చేసినప్పటికి యింతవరకు పై కాలువ స్కీము తలపెట్టలేదు.

బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా అవసరం

మొత్తం తాలూకాలో బెళగుప్ప ఫిర్కామినహా మిగతా నాలుగుఫిర్కాలలో కపిల బావుల సేద్యం చెప్పుకోదగినంత ఎక్కువగానే యున్నది, ఈ కపిల బావుల క్రిందనే ఈనాడు మొత్తం చెరువుల క్రింద సాగయ్యే భూమికంటే రెండురెట్లు ఎక్కువ భూములలో వరి, రాగి పండింపబడుతూ వుంది. విద్యుచ్ఛక్తి లేనందువల్ల కపిలభావుల సేద్యం లైతాంగానికి విపరీతమయిన వ్యయప్రయాసలు కలిగిస్తుందనేది జగద్విదితము. ఈ కష్టాన్నుండి గట్టెక్కుటకుగాను తాలూకాకు వెంటనే విద్యుచ్ఛక్తిని సమృద్ధి చేయవలసినదిగాఏర్పాటు రైతాంగం మంత్రులకు శాసన సభ్యులకు మహజర్లు రాయబారాలద్వారా మొరపెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం డబ్బులేదనే మంత్రాన్నే వల్లిస్తూంది.

ములకలేడు చెరువుపట్ల అలక్ష్యం

కల్యాణదుర్గం తాలూకాలో ములకలేడు చెరువు పెద్దచెరువులలో ఒకటి. దానిక్రింద సుమారు 700 ఎకరాల భూమి సాగుఅగుచున్నది. ప్రభుత్వపు లెక్కలప్రకారము 624 ఎకరాలు [illegible] 50 ఎకరాలు [illegible] సాగు క్రిందనే సాగుఅగుచున్నది. ఈ చెరువు నుండివచ్చు సుమారు 600 [illegible] 400 వ్యవ [illegible] సాయకారీ కుటుంబాలు జీవించుచున్నవి. గ్రామం కివిన్యూపిస్తు 14 వేల రూపాయలకు పైబడి వుంటుంది. పై చెరువుకు రెండు వంకలద్వారా మాత్రమే నీరు లభించుచున్నది. (1) కామసలవంగ (2) పెద్దవంక. ప్రభుత్వపు లెక్కలప్రకారమే గడచిన 20 సంవత్సరాల్లో 4 సార్లు మాత్రమే చెరువునిండి మొరవు పడినది. మొరవు పడిన సంవత్సరములకూడా పంటకు నీరుచాలక 2 అణాలవరకుండి 4 అణాలవరకు పంట ఎండి పోవుచున్నది. మొరవు పడిన సంవత్సరం మినహా మిగతా సంవత్సరాల్లో (కొద్దిగా నీరువచ్చిన ఏడు) ప్రభుత్వము కెట్‌రిమిషన్ యిచ్చినది. పై చెరువును నాన్ ప్రిఫరియన్ సోర్సుగల చెరువుగ ప్రభుత్వము పరిగణించినది. అంటే అధికవర్షాలు కాలంలోకూడా చెరువునిండిన సంవత్సరము ఒకే పంటకు నీరు సరిపోగలదని, ఏ మాత్రము వర్షాలు తగ్గినా నీరు చాలక పెట్టిన పంట ఎండిపోవుట తథ్యమని అందరికి తెలుసు.

అనుప్పల్లి చెరువుకు ప్రజాధనం దుర్వినియోగం

ఈ చెరువుకు వచ్చు వంకలలో ప్రధానమైనది కానుగులవంక ఈ వంక ములకలేడు చెరువుకు 8½ మైళ్ళ దూరములోవుండు అనుప్పల్లి మీదుగా ప్రవహించి ములకలేడు చెరువుకు వచ్చుచున్నది. ఈ వంకకే అనుప్పల్లివద్ద ఆదనంగా దురియొక చెరువును నిర్మించాలని ప్రభుత్వము నిశ్చయించినది. దీనివల్ల కొద్దిమంది భూస్వాములు మాత్రమే లాభం పొందుతారు 1500 కుటుంబాలకు పోషించే ములకలేడు చెరువుకు ఎండబెట్టి తాము ఎన్నికల్లో ఓట్లకోసం వారికిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోడానికి మొగ్గారు తాలూకా రైతాంగానికి అన్యాయకరంగా కాలవలసిన స్కీములకు డబ్బు లేదని మొండిచెయ్యి చూపుతూ 4 కుటుంబాలకు వుద్ధరించుటకు 77000 రూపాయలు మంజూరు చేసినది. ములకలేడు, ముచ్చుకోట, [illegible] పార్శ్వం, పుట్టేడు, అప్పనపల్లి తదితర గ్రామాల రైతాంగం వ్యతిరేకిస్తుందని తెలిసికూడా అనుప్పల్లివద్ద చెరువు నిర్మించుటకు డబ్బు మంజూరు చేసారం సహించరానిది.

ఇదివరకు నిర్మించడంవల్ల 90 ఎకరాలు [illegible] అనుకుకు నీరు కలదని అధికారులు [illegible] తేలినది. పై 90 ఎకరాల్లో 15 ఎకరాలు మినహా [illegible]

మహారాష్ట్ర రైతాంగంలో నూతనోత్సాహం

1 లక్షా 30 వేల సభ్యత్వంతో పురోగమిస్తున్న రైతు ఉద్యమం

[విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి]

నాసిక్, జూన్ 8

మహారాష్ట్ర కిసాన్‌సభా, షేత్ కారీ సభా రెండూ ఐక్యం కావడంతో యీనాడు మహారాష్ట్ర రైతాంగంలో నూతనోత్సాహాన్ని ఇనుమడింప జేసింది. ఒక్క సంవత్సరం కాలంలో రైతుసంఘ సభ్యత్వం 5 వేలనుండి 1 లక్ష 30వేలకు పైగా పెరిగి రైతు ఉద్యమం పురోగమిస్తోంది.

గడచిన సంవత్సరం కాలంలో మహారాష్ట్ర రైతు వుద్యమం పురకలు వేస్తూ ముందుకు సాగుతూవచ్చింది. గత సంవత్సరం మొత్తంమహారాష్ట్రంలో రైతుసంఘ సభ్యత్వం కేవలం 5 వేలు మాత్రమే. మహారాష్ట్రంలోవున్న వుద్యమానికి తగిన సభ్యత్వం కాకపోయినా, వుద్యమం ఎంత నిర్మాణహీనంగా వున్నదో ఈ స్వల్ప సభ్యత్వం సూచిస్తుంది. కాని ఈ ఏడాది జరిగిన మహాసభ నాటికి ఆ సభ్యత్వం 1 లక్ష, 30 వేలకు పెరిగింది. దీనినిబట్టే వుద్యమం ఎంత త్వరితంగా పురోగమిస్తున్నదో తెలుస్తుంది.

కిసాన్‌సభ, షేత్‌కారీసభల ఐక్యం

ఉద్యమం పురోగమనానికి విశేషంగా తోడ్పడిన మహత్తర విషయం ఒకటి వున్నది. మహారాష్ట్రంలో రైతాంగంలో విశేషమైన పలుకుబడి గల పెజంట్సు అండ్ వర్కర్సు పార్టీ నాయకత్వాన వున్న షేత్‌కారీ సభ (రైతుసంఘం) పూర్తిగా మహారాష్ట్ర కిసాన్ సభలో లీనమైపోయింది. ఇందుకు 6 నెలలగా అఖిలభారత కిసాన్‌సభ, మహారాష్ట్ర కిసాన్ సభల పక్షాన శ్రీయుతులు నందూరి ప్రసాదరావు, సర్దేశాయ్, మాధవరావ్ గయిక్వాడ్, శ్యామ్‌రావ్ పరులేకర్‌గార్లు పెజెంట్సు అండ్ వర్కర్సు పార్టీతో సంప్రదింపులు, చర్చలు జరుపుతూ వచ్చారు. వీటి ఫలితంగా అనేక జిల్లాలలో పెజెంట్సు అండ్ వర్కర్సుపార్టీ స్థానిక శాఖలు కిసాన్‌సభలోచేరి పని చేస్తూ వచ్చాయి. చివరకు మొత్తం పార్టీగా మహారాష్ట్ర మంతటా జేరుటకు పెజెంట్సు అండ్ వర్కర్సుపార్టీ నిశ్చయించుకొని' కాన్ఫరెన్సు జరుగుతూ వుండగానే జేరటంజరిగింది. మహారాష్ట్రంలో రైతు వుద్యమం బలీయంగా పెరగటానికి ఇది ఎంతో అవకాశాన్ని కలిగిస్తున్నది.

ఐక్యక్షామ నివారణ సంఘం ఆదర్శ కృషి

గత సంవత్సరంలో మహారాష్ట్ర కిసాన్‌సభ గణనీయమైన కృషిచేసింది. నిరుడు మహారాష్ట్రంలో భయంకరమైన కరువు దాపరించింది. ఈ సందర్భంలో ఐక్యక్షామ నివారణ సంఘాన్ని వివిధపార్టీలు, సంస్థలతోఏర్పరచుటానికి ఆసంఘం పక్షాన క్షామనివారణ నిధిని వసూలు చేయడానికి రైతు సంఘాలు విశేషమైన కృషిసాగించాయి. ప్రభుత్వం

వసూలు చేయడానికి రైతు సంఘాలు విశేషమైన కృషిసాగించాయి. ప్రభుత్వం

జమాబందీయాత్ర

(3వ పేజీ తరువాయి)

యించి అర్జీవ్రాయించుకొని జమాబందీ ఆఫీసరు కొరకు కాచుకొని కూర్చున్నాడు. చివరకు దొరవారు దంగాకు నుండి కారులోవచ్చి బూట్లశబ్దంతో హాలంతా హడలి పోయేటట్టుచేసి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. అక్కడి జనమంతా దొరవారి దర్శనార్థం మూగారు. కన్నాలు, మువపబులు, రివెన్యూ ఇన్సపెక్టర్లు వచ్చిన వారినుండి అర్జీలు యిర్వకుండా కావలసిన్నిప్రతి బంధకాలు కల్పిస్తున్నారు. "భూమి పోవాలంటే అర్జీలుయివ్వండి. భూమి కావాలంటే అర్జీలు యివ్వకుండా వెళ్లండి" అని దబాయించి అర్జీలు వాపసు తీసుకుంటున్నారు. రంగన్నను కూడా అర్జీ వాపసు యివ్వమని అడిగారు. రంగన్న మాత్రము దొరవారికి అర్జీ యివ్వాలని దృఢనిశ్చయంతో వున్నాడు. అందువల్ల పినిపించనట్లు నటించాడు. చివరకి గట్టిగా అడిగితే, అర్జీ దొరవారికి యిచ్చి నా ధాన్యం, నా మనుం కంచం తీసుకొనివెళ్ళాలని తెగేసి చెప్పాడు.

రంగన్న గ్రామమురుంతు బయలుదేరివచ్చిన వెంటనే బయటి ప్రపంచాన్ని మరిచి దాదాపు లోపలికి ప్రవేశించాడు. టేబుల్ వద్దకెళ్ళి అర్జీ చేతికిచ్చి నమస్కారంచేయ పోగా నుద్యమ్ము గుమస్తా అందుకున్నాడు. వెనుకనుండి ఆఫీసు రంగన్న వైపు క్రింగు మీగుగా చూచుచూశాడు. రంగన్న ఒళ్ళు పులకరించింది. నమస్కారం పూర్తి నమస్కారం వెడుతున్నాడే కాని గుమాస్తాడు చప్పుడు చేయడం లేదు. ఇక్కడ [illegible] "[illegible] పనికుదుంపు నాధాన్యం, నామనుం, నాకుదుం యిప్పించండి." "నోరుమూయి వెధవా! [illegible] అంటించకుండా పట్టి కాగితము తెచ్చావురా!" అని గద్దించి అర్జీ ముఖాన పడేశాడు. బయటికి వెళ్ళి తన గ్రామ తలారీ దర్గర బ్రతిమాలి అప్పుతెచ్చి పండ్రెండు అణాల స్టాంపు అంటించుకొని మళ్ళీ ప్రవేశించి యిచ్చబోయాడు. గుమాస్తా అందుకొని ఆఫీసు టేబిల్‌పై పెట్టాడు. ఆఫీసరు అమాంతంగా మండిపడి మళ్ళీ వచ్చావురా అని అర్జీ వెనుక భాగమున పెన్సిల్ కొట్టివేయ వీలుబడదు అని వ్రాశాడు. దానిని చదవగా విని భోరుమని ఏడ్చి "దేవరా! కనికరించండి"అని బ్రతిమాలాడు. "పట్టం లేకపోతే భూమి పరులు. ముందుకు పైశాన్లీ వుండదు. అసలు పన్ను వుండదు." రంగన్న మాత్రం తన నిర్బాగ్య జీవితాన్ని ఏకరువు పెట్టుకూ బ్రతిమాలుకుతున్నాడు. "పైలెవ్స్" అని బెల్ కొట్టాడు. వెంటనే యిద్దరు వ్యూన్సరచ్